# మిడ్‌నైట్ ఛానెల్

ఎం.ఆర్.రాజ్జీ

## వెరైటీకోసం

బెడ్ రూమ్‌లో ఎ.సి. ఆన్ చేసి వుంది. చల్లటి గాలి ఆ గదిని చల్లబరుస్తూ, అందులో వున్న రెండు శరీరాలను మాత్రం వేడెక్కిస్తోంది.

బ్లూ కలర్ బెడ్ లైట్ వెలుతురు, పాప్ మ్యూజిక్కూ, ఆవరించిన పరిమళం ఆ గదిని స్వర్గంగా మార్చేశాయి. "రా" అంటూ ఆమె అతణ్ణి ఆహ్వానించలేదు. కానీ, ఒళ్ళు విరుచుకుంది. ఆ మేని విరుపులో 'సెక్సీ మెరుపు' కనిపించింది. పైట తప్పుకుంది. 'మన్మథుడు విల్లు వంచితే యిలాగే వుంటుందా?' అన్పించిందా భంగిమ చూశాక.

ఆమె పెదవులకు లిప్‌స్టిక్ పూసుకోలేదు. కానీ ఎర్రగా మెరుస్తున్నాయి. ఆ పెదవుల మధ్య బ్లాక్ గ్రేప్ సగ భాగం లోపల, సగ భాగం బయటా వుండిపోయింది. మంచం పైన మోకాళ్ళ మీద నిలబడి అతడి వైపు చూసింది.

అతడేమీ ప్రవరాఖ్యుడి రిలేటివ్ కాదు, బ్రహ్మచారీ కాదు.

అతనికి సెక్సీ ఇన్విటేషన్ అందింది.

అతని పేరు చక్రవర్తి.

ఆమె పేరు మోహిని.

వారి పరిచయానికి నాంది రాంగ్ నెంబర్ ప్రస్తావన– రొమాంటిక్ టాక్.

*** *** ***

టెలిఫోన్ డైరెక్టరీ మొత్తం తిరగేసినా తనకి కావలసిన నెంబర్ దొరకలేదు. విసుగ్గా వుంది చక్రవర్తికి.

తన కంపెనీకి సంబంధించిన ప్రొడక్ట్‌ని ప్రమోట్ చేయడానికి ఓ సూటబుల్ పర్సన్ కావాలి. నెల రోజుల క్రితం అనుకోకుండా ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. అతని టాలెంటూ, వాక్చాతుర్యం నచ్చాయి. ఎప్పటికైనా పనికిరాక పోతాడా? అని అతని ఫోన్ నెంబర్ తీసుకున్నాడు.

ఆ ఫోన్ నెంబర్ మిస్ అయ్యింది.

పేరు మోహన కుమార్ అని గుర్తుంది. ఫోన్ నెంబరే గుర్తుకు రావడం లేదు. డైరెక్టరీ మొత్తం వెతికి ఆ పేరు గల వాళ్ళందరికీ ఫోన్ చేసినా, తనకు కావలసిన శాల్తీ దొరకటం లేదు. ఓ చోట మోహినీ కుమార్ అని వుంది. చిన్న ఆశ... డైరెక్టరీలో పేరు తప్పు పడిందేమో!

ఆ నెంబర్‌కు డయల్ చేశాడు.

ఓ అమ్మాయి గొంతు విన్పించింది. ఓ నిట్టూర్పు విడిచి,–

"మోహన్ కుమార్ గారున్నారా?" అని అడిగాడు దొరకొచ్చన్న ఆశ మదిలో ఓ మూల మెదులుతుండగా.

"ఓహ్...కుమార్ గారా..లేరు.. మీరు..?" ఎగిరి గంతేయాలన్పించింది.

"మీరూ....?"

"మిసెస్ కుమార్‌ని".

"ఓహ్ అయామ్ లక్కీ..."

"ఎందుకు? కుమార్ గారికి ఫోన్ చేస్తే నేను ఎత్తినందుకా?" ఆమె గొంతులో హస్కీనెస్.

"ఛ...ఛ..అందుక్కాదు..." తడబాటుగా అన్నాడు.

"అంటే ఫోన్‌లో నా వాయిస్ ఇబ్బందిగా వుందా?"

"నో...నో!" నా వుద్దేశం అది కాదు",

"ఏంటీ చెమటల్లు పడుతున్నాయి? ఫ్యాన్ వేసుకోలేదా?" ఆమె కంఠంలో అల్లరి.

ఉలిక్కి పడ్డాడు. నిజమే! తన నుదుట చెమట..ఫ్యాన్ వేసుకోలేదు. కొంపతీసి ఆ అమ్మాయి దగ్గర టెలీపతీ లాంటి విద్య ఏమైనా వుందా?

"అమ్మాయిలతో మాట్లాడ్డం ఫస్ట్ టైమా?"

ఉక్రోషం వచ్చింది చక్రవర్తికి.

"అదేం కాదు. నా ఫీల్డ్‌లో బోల్డు మంది అమ్మాయిలతో మాట్లాడాను".


"బహుశా పోట్లాడిన ఎక్స్‌పీరీయన్స్ లేదనుకుంటా?"

"పోట్లాట...!"

అటు వైపు నుంచి నవ్వు విన్పించింది.

చిన్న ఇబ్బంది...అవతలి వైపు తనకు తెలిసిన వ్యక్తి భార్య...తను ఫ్రాంక్ అయితే బాగోదు. కానీ అవతల వ్యక్తి స్పీడు చూస్తుంటే...ఎందుకో చక్రవర్తి ఒంట్లో నరాలు జివ్వుమన్నాయి.

"ఏంటీ! ఒంట్లో రక్తం వేడెక్కి, నరాలు జివ్వుమంటున్నాయా?"



"అవునవును...కాదు...కాదు...అదీ...అదీ..."

"ప్చ్..మీకింకా పెళ్ళి కాలేదనుకుంటా..."

"అయ్యిందయ్యింది" కంగారుగా అన్నాడు.

"ఓహ్...మీ ఆవిడ ఇంట్లో లేదా? ఐమీవ్ పుట్టింటి కెళ్ళిందా?"

"ఎగ్జాట్లీ..."

"ఒంటరిగా మూడంకె వేసి...ప్చ్..."

అతనికేం మాట్లాడాలో అర్థం కాలేదు.

"ఇంతకీ పని మా వారితోనేనా? లేక..."

అతను బిత్తరపోయాడు...అంత ఇదిగా చెబుతుంటే.

"అదే...చిన్న పని..."

"అయితే మీరు వెంటనే వచ్చేయండి. ఆయన్ని కలుసుకోవచ్చు. కుదరక పోతే నన్ను కలుసుకోవచ్చు." ఆమె కంఠంలో టీజింగ్ ప్లస్ ఇన్విటేషనూ..

"అలాగలాగే...థాంక్యూ..పెట్టేయనా?"

"ఏంటి?" ఆమె గొంతులో కొంటెతనమూ, ప్లస్ జాణతనమూ.

"అదే ఫోను..." చక్రవర్తి గొంతులో తడ బాటు.

"మరి నా అడ్రస్ వద్దా?"

"చెప్పండి".

ఆమె అడ్రస్ చెప్పింది.

అతను నోట్ చేసుకొని..ఫ్రెష్‌గా తయారై బయల్దేరాడు.

*** *** ***

పెద్ద బంగళా...గూర్ఖా కూడా లేడు. 'తనకు పరిచయం అయిన వ్యక్తి ఎంత సాదాసీదాగా వున్నాడు? అలాంటి వాడికి ఇంత పెద్ద బంగ ళానా? ఇతను తన కంపెనీ ప్రొడక్ట్‌ని ఏ విధంగా ప్రమోట్ చేయగలడు? తను పని చేసే కంపెనీలనే కొనగల కెపాసిటీ వున్న వ్యక్తిలా వున్నాడసలు' అనుకున్నాడు.

లోపలికి అడుగు పెట్టాడు.

సోఫాలో ఓ అందమైన అమ్మాయి మిడ్డీలో వుంది. పాలరాతి శిల్పంలా వుంది. కాలిమీద కాలు వేసుకుని విలాసంగా కూచుని వుంది. అతను వెళ్ళగానే లేవను కూడా లేవలేదు. కూర్చోమంది.

ఇబ్బందిగా కూర్చున్నాడు.

"గూర్ఖాను కూడా పంపించేశాను" అంది హస్కీగా.

అర్థం కాలేదతనికి.

కుడి నుంచి కాలిని ఎడమ వైపుకు మార్చింది.

'బేసిక్ ఇన్‌స్టింక్ట్'లో షరాన్ స్టోన్ భంగిమ గుర్తొచ్చింది.

నునుపుదేరిన ఆ పిక్కలు...మోకాలిపై భాగం వరకూ స్పష్టంగా కనిపిస్తోంది.

ఒక్క క్షణం అతడి పెదాలు తడారి పోయాయి.

"రండి...బెడ్ రూమ్‌లో వెయిట్ చేద్దాం..మా ఆయన కోసం..."

బెడ్రూంలో ఆమె భర్త కోసం తను వెయిట్ చేయడమేమిటో అర్థం కాలేదు.


ఆమె లేచింది. అతడామెను అనుసరిం చాడు.

బెడ్ రూమ్‌లోకి వెళ్ళగానే స్వర్గంలోకి అడు గుపెట్టినట్టుంది.

చక్రవర్తి ఎంటరవ్వగానే ఆమె తలుపు మూసింది.

"చేసుకుందామా?" గుసగుసగా అడిగింది.

ఒక్క క్షణం అయోమయం...ఆ తర్వాతంతా శృంగారోద్రేకమే..




ఎ.సి. చల్లదనంలో ఆమె శరీరం వెచ్చదనం కోరుతోంది.

అతడ్ని మీదికి లాక్కుంది.

అతనికి అనుభవం కొత్త. ఆమె రెచ్చిపో తోంది. అతను ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు ఆమె ఉద్రేకం ముందు.

క్షణాలు సైతం కరిగిపోక ముందే ఆమె ఒంటి మీద ఆచ్ఛాదనలు ఒక్కొక్కటే తొలగిం పబడ్డాయి.

ఒక్క క్షణం ఆమె అనాచ్ఛాదిత దేహం చూసి, మోహంతో పరవశమై, ఉద్రేకంతో, వివశత్వంలో మునిగిపోయాడు.

ఆమె ధాటికి అతను "నేను శరణాగతుణ్ణి" అనక తప్పలేదు. కెరటంలా విరుచుకుపడింది. అందిన చోటల్లా ముద్దుల ముద్రలు గుర్తు లుగా వేసింది. ఆమె వేడి నిట్టూర్పుల ముందు అతను తేలిపోయాడు.

అలా...ఆమె గుండెల మీద అలసి, సొలసి వాలిపోయాడు.

*** *** ***

"ఎలా వుంది?" అడిగింది మోహిని నైటీలోకి మారుతూ.

"బావుంది" సిగ్గుగా చెప్పాడు చక్రవర్తి ఆ సమయంలో ఆమె డామినేషన్ గుర్తొచ్చి.

"కొత్త కదా! నీకు అలాగే వుంటుంది బెరుకు..." అంది.

అది కాంప్లిమెంటో...తిట్టో అర్థం కాలేదు. పైగా 'కొత్త కదా? అంటోంది. అంటే, ఆవిడకిది పాతా?'

*** *** ***

హాలులోకి వచ్చాక చూశాడు గోడకు వేలాడేసి వున్న ఫొటోని.

"మావారు..కుమార్..." అంది.

ఆరు పదుల వృద్ధుడతను.

అతని పేరు కుమార్. ఆయన ముగ్గురు భార్యలూ చనిపోయేరు. నేను అతని నాలుగో భార్యని. జస్ట్ ట్వంటీ ఫైవ్ క్రాసయి త్రీమంత్స్ అవుతుందంతే...ఆయన మనల్ని యిలా చూసినా ఏమనుకోడు..యూ డోంట్ వర్రీ... అప్పడప్పుడు వస్తూండు" అంది. ఎందు కంటే ఆయన నాకు పనికి రారు...వయసైపో యింది. పైగా...యిం...పొ.. .టెం...ట్"

తను రాంగ్ అడ్రస్‌కు వచ్చాడని అర్థమైంది. కానీ రైట్ ప్లేస్‌కు వచ్చాడు.

*** *** ***

అలా వాళ్ళ మధ్య ఆ అనుబంధం పెరిగింది. ఎ.సి. రూమ్‌లో మోహిని మీద వున్న చక్రవర్తి ఇప్పుడు రెచ్చిపోతున్నాడు.

"గుడ్...వెరీ గుడ్...ప్రొసీడ్..." అంది మోహిని అతడి వైపు చిలిపిగా చూస్తూ.

కానీ, అతనికా క్షణం తెలియదు..అదే ఆమెతో అతని చివరి కలయిక అని.

ఎందుకంటే చక్రవర్తి బెడ్ మీద ఆమెతో ఆట ఆడుతున్నప్పుడే ఓ ఫోన్ వచ్చింది.

"మనోజ్ కుమార్ వున్నారా?" అంటూ. అది రాంగ్ నంబర్ కాల్. అయినా అటెండయ్యింది మోహిని.

ఆమెకు మరో వ్యక్తి దొరికాడు. సెక్స్ అందివ్వ లేని భర్తా వద్దు. రొటీన్‌గా వుండే సెక్సూ వద్దు. కొత్త రుచి కావాలి. అందుకే ఆ రాంగ్ నంబర్ కాల్‌ని రైట్ డైరెక్షన్ లోకి డైవర్ట్ చేసి ఇన్వయిట్ చేసింది 'బెడ్ రూమ్‌లోకి రా' అంటూ.